కేపీహెచ్‌బీ కాలనీలో గంజాయి స్వాధీనం

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 14: గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తున్న యువకుడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద 1100 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేపీహెచ్ కాలనీ పోలీసులు తెలిపిన ప్రకారం... శ్రీకాకుళం జిల్లా, పాతపట్నంకు చెందిన బచల లోకేశ్(22)నగరంలోని బోరబండలో నివసిస్తూ సెంట్రింగ్ పనులు చేస్తున్నాడు. కాగా, శుక్రవారం రాత్రి లోకేశ్.. కేపీహెచ్‌బీ కాలనీ హైదర్‌నగర్ రెయిన్బో వైద్యశాల వద్ద ఓ బ్యాగులో ఎండు గంజాయిని విక్రయిస్తున్నాడని విశ్వసనీయ సమాచారంతో పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేసి పట్టుకున్నారు. అతను మహారాష్ట్ర నుంచి గుర్తు తెలియని వ్యక్తి నుంచి గంజాయిని తీసుకొచ్చి.. ఇక్కడ విక్రయిస్తూ సొమ్ము చేస్తున్నట్లు నిర్ధారించారు. అతని వద్ద 1100 గ్రాములు గంజాయిని, ఓ సెల్ ఫోను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీ కాలనీలోని శ్రీపద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి 32వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం వేంకటేశ్వర స్వామి, పద్మావతి, ఆండాళ్, లక్ష్మీగణపతి, ప్రసన్నాంజనేయస్వామి, సరస్వతి, గోవిందరాజు, వరాహ స్వామివాళ్ల ఆలయాల్లో ప్రత్యేక అలంకరణ అభిషేక పూజలు జరిగాయి. సాయంత్రం పుత్రకామేష్టి పూజలు జరిగాయి. నేడు కళ్యాణమస్తు శుభ వివాహ ప్రాప్తి సర్వదోష నివారణ యాగం పూజలు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. *– కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 14*

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 14: కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో శనివారం కూరగాయల ధరలు (కే జీ–రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 23, వంకాయ 23, బెండకాయ 35, పచ్చిమిర్చి 45, బజ్జి మిర్చి 35, కాకరకాయ 35, బీరకాయ 38, క్యాబేజి 16, ఫ్రెంచ్ బీన్స్ 55, క్యారెట్ 37, కాలీఫ్లవర్ 23, దొండ 18, చిక్కుడు 50, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 33, క్యాప్సికం 55, ఆలుగడ్డ 24, కీరా 18, దోసకాయ 17, సొరకాయ 12, పొట్లకాయ 23, కందగడ్డ 45, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 24, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ 9 నుంచి 11, చామగడ్డ 28, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 24 నుంచి 30, మునగకాయ(1) 5 నుంచి 6, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

కాకతీయనగర్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, తదితరులు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే వివేకానంద్

బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్, జూన్ 14: కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్, కాకతీయనగర్‌లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శనివారం అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా గండిమైసమ్మ– బాచుపల్లి ప్రధాన రహదారిలోని డా. రెడ్డీస్ ల్యాబ్ వద్ద సిగ్నల్ ఏర్పాటు చేయాలని, అదే విధంగా కాలనీలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా సీసీ రోడ్డు పనులు, పార్కులను అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోజు రోజుకు వెలుస్తున్న కొత్త కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పరుస్తున్నామని, రానున్న రోజుల్లో కాకతీయనగర్ కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తానన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ ప్రశాంత్, మేనేజర్ పవన్, డీఈ వసంత, మేనేజర్ జైరాజ్, శానిటేషన్ ఇంచార్జ్ సుకృత రెడ్డి, విద్యుత్ ఏఈ శశిధర్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు పైడి మాధవి, బాలాజీ నాయక్, పెద్దిరెడ్డి సుజాత, బొర్రా దేవిచందు ముదిరాజ్, మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతిసతీశ్, నాయకులు సాంబశివరెడ్డి, దండుగులస్వామి, వైఎస్.ప్రవీణ్, అనిల్, సతీశ్ రెడ్డి, ప్రదీప్, బొబ్బ శ్రీను, భిక్షపతి, మేకల మధుసూదన్, దుసకంటి వెంకటేశ్, విద్యాసాగర్, జలగం చంద్రయ్య, కాకతీయ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

జీడిమెట్ల: క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ ఎస్.ఆర్.నాయక్‌నగర్‌లోని బ్యాడ్మింటన్ ఇండోర్ షటిల్ కోర్టులో ఏస్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. అనంతరం టాస్ వేసి టోర్నమెంట్‌ను ప్రారంభింపజేశారు. ఆయన మాట్లాడుతూ..క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జి.హేమలతా సురేశ్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, బీఆర్ఎస్ నాయకులు, ఎస్.ఆర్.నాయక్‌నగర్, అపురూప కాలనీ, మోడీ బిల్డర్స్ కాలనీల కార్యవర్గసభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

విజయదుర్గా దేవాలయం అష్టమ వార్షికోత్సవం



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, తదితరులు

దుండిగల్, జూన్ 14: శక్తిస్వరూపిణీ అయిన అమ్మవారిని కొలువడం ద్వారా సర్వదా విజయం చేకూరుతుందని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం(సర్కిల్) డివిజన్, మిథిలానగర్‌లోని శ్రీవిజయదుర్గా దేవాలయం అష్టమ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శక్తిస్వరూపిణీ అయిన అమ్మవారిని కొలువడం ద్వారా విజయప్రాప్తి కలుగుతుందని, అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు రంగరాయ ప్రసాద్, దేవాలయ కమిటీ సభ్యురాలు రజిని, అమరేశ్వరీ, సీమవో, పద్మా, శివలీల, భవాని, వాణి, మిథిలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సిందూర్ విజయానికి సూచికగా రక్తదానం



ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం విజయం సాధించడం దేశ పౌరులందరికీ గర్వకారణమని, దీనిని గర్విస్తూ పదివేల పండ్ల మొక్కలను పంపిణీ చేయడం అభినందనీయమని కూకట్‌పల్లి జనసేన ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ అన్నారు. శనివారం కేపీహెచ్బీ కాలనీ 3వ పేజ్ రమ్య గ్రౌండ్‌లో వాసుదేవుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ విజయానికి సూచికగా రక్తదాన శిబిరంతోపాటు పదివేల పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జస్టిస్ భవాని ప్రసాద్, మిర్యాల రాఘవరావు, వాకాడ తిరుమలరావు, బసవ శ్రీనివాస్, అందే శ్రీరామ్ మూర్తి, ఎర్ర ఆనంద్ రావు, దాసరి రంగారావు, మోటేపల్లి భరత్ కుమార్, హెచ్ఎన్ మూర్తి, ఉచా రాంబాబు తదితరులు పాల్గొన్నారు. *– కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 14*

ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

నాలా అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం

అల్లాపూర్, జూన్14: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.కోట్లు నిధులు వెచ్చించి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారని కార్పొరేటర్ సబిహా బేగం అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని రామారావు నగర్‌లో జరుగుతున్న నాలా అభివృద్ధి పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..గతంలో చిన్నపాటి వర్షానికి నాలా పొంగి పరివాహ ప్రాంతాల్లో నివసించే వారి ఇండ్లలోకి వరద నీరు ముంచేదని, దీంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీసేవారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న దశాబ్దాల ముంపు సమస్యను ఎమ్మెల్యే కృష్ణారావు అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి శాశ్వత పరిష్కారం చూపారన్నారు. రామారావు నగర్ నుంచి బబ్బుగూడ వరకు 1200 మీటర్ల పొడవు, నాలాకు ఇరువైపులా ఐదు మీటర్ల వెడల్పుతో ఆర్‌సీసీ వాల్ నిర్మాణం, పైన స్లాబ్ వేసి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇక మిగిలిన నాలా విస్తరణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు.

ఫతేనగర్ ఎల్బీఎస్‌నగర్‌లో సమస్యలు పరిష్కరిస్తా

ఫతేనగర్ ఎల్‌బీఎస్‌నగర్‌లో పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ సతీశ్ గౌడ్

కార్పొరేటర్ సతీశ్ గౌడ్

బాలానగర్, జూన్ 14: ఫతేనగర్ ఎల్బీఎస్‌నగర్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోనీ లాల్‌బహదూర్ శాస్త్రి నగర్‌లో ఆయన పాదయాత్ర చేసి బస్తీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా గల కమ్యూనిటీహాల్ ప్రహరీ కూలిందని డ్రైనేజీ డామేజ్ అయిందని కార్పొరేటర్‌కు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఆయన వివరించారు. జలమండలి, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున స్థానికులకు మరిన్ని సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కె.రాములు,శివశంకర్ గౌడ్, బద్రి శంకర్, ప్రవీణ్, ఎర్ర నరసయ్య, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పైపులైన్ పనుల్లో నాణ్యత పాటించాలి

బాలానగర్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

బాలానగర్, జూన్ 14:డ్రైనేజ్ పైప్‌లైన్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని వినాయకనగర్ రోడ్ నంబర్–4లో జరుగుతున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. నాణ్యత లోపిస్తే పైప్‌లైన్ ద్వారా లీకేజీలు మొదలవుతాయని సూచించారు. నాణ్యత పాటిస్తూనే పనులను సకాలంలో పూర్తి చేయాలని, లేని పక్షంలో కాలనీవాసులు ఇబ్బందులు పడుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిద్ధిరాములు, సందీప్, మోనప్ప, క్రిస్టఫర్, సుదర్శన్ పాల్గొన్నారు.

వినాయకనగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్

హనుమాన్ నగర్ సమస్యలు పరిష్కరిస్తా

ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ నరసింహ యాదవ్

హనుమాన్‌నగర్‌లో పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ నరసింహ యాదవ్

బాలానగర్, జూన్ 14: ఓల్డ్ బోయినపల్లి డివిజన్ హనుమాన్ నగర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో పాదయాత్ర చేసి బస్తీ వస్త్రం కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లో వోల్టేజ్ సమస్య, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ సమస్య, తాగునీటి సమస్య, వీధిలైట్లు, కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని, చెత్త డబ్బింగ్‌ను తొలగించాలని, బురదమయంగా తయారైన రోడ్డును శుభ్రం చేయాలని స్థానికులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని జలమండలి, విద్యుత్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. సమస్యలు సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో హనుమాన్ నగర్ అధ్యక్షుడు పోచయ్య, జనరల్ సెక్రెటరీ రవికుమార్, నరసింహారాజు, సతీష్, రమేష్, సంపత్, మల్లేష్, బాల్రాజు, మట్టి శ్రీనివాస్, రమేష్ గౌడ్, మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

ఆలయ ప్రాంగణంలో ఎంపికైన నూతన బోనాల ఉత్సవ కమిటీ ప్రతినిధులు

దుండిగల్, జూన్ 14: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 30వ డివిజన్ జర్నలిస్ట్ కాలనీలోని శ్రీ చెర్ల ఎల్లమ్మ అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా శనివారం నూతన ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆస్కానీ మారుతిసాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చెర్ల ఎల్లమ్మ తల్లి ఆలయ బోనాల ఉత్సవ కమిటీ ధర్మకర్తగా కొలను శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య సలహాదారులుగా కొలను సునీల్ రెడ్డి, ముక్క దేవేందర్ గుప్తా, నాగేంద్ర చారి, మేకల జీతయ్య, పెంటయ్య, ఉత్సవ కమిటీ చైర్మన్‌గా అస్కానీ మారుతిసాగర్, అధ్యక్షులుగా ముక్కర్ల లాలయ్య, ఉపాధ్యక్షులుగా కె.రాముయాదవ్, పి.మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా కొలెపాక వెంకట్, సంయుక్త కార్యదర్శిగా ఓ.లింగస్వామి, సహాయ కార్యదర్శిలుగా టి.కృష్ణారావు, పితాని శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎం.మారుతికుమార్, కెవివి సత్యనారాయణ, ఏ.గోవిందరావు, కె.రమేశ్, దాలి నాయుడు, కోశాధికారులుగా టేకుల సుధాకర్‌రెడ్డి, దామెర జగదీశ్వర్‌గుప్తా, కార్యవర్గ సభ్యులుగా జీ.శ్రీనివాస్, కె.వెంకటేశ్, ఎం.మహేశ్, లక్ష్మణ్, జి.వెంకట్రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆషాడ మాసం చివరి ఆదివారం రోజున బోనాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన

కొండాపూర్, జూన్ 14:వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురి నృత్యకారుల ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, కూచిపూడి నాట్య గురువులు మద్దాలి ఉష గాయత్రి శిష్య బృందం 'కూచిపూడి విభావరి'తో ప్రత్యేకంగా అలరించారు. వాతాపి గణపతి, స్వామినాథ, శివ దీక్ష, ప్రహ్లాద పట్టాభిషేకం, బాల కనకమయ, చక్కని తల్లికి, శ్రీ కృష్ణ జనన శబ్దం, అలరులు కురియగా, గొల్లకలాపం, తిల్లాన అంశాలను వాసవి చౌదరి, ఆశ్రిత షిండే, యశస్వినీ శ్రీ, శ్రద్ధ వారణాసి, సహస్ర, చేరిష్య ప్రదర్శించిన తీరు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది.

నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు

తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభం

ఘట్‌కేసర్, జూన్ 14: తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతిలో ప్రవేశాలకు మండల స్థాయి సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి శ్రీధర్ తెలిపారు. ఘట్‌కేసర్‌లోని బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 17న 4వ తరగతి ప్రవేశం కోసం 3వ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు అర్హులు అని చెప్పారు. ఈ ప్రవేశానికి 2016 సెప్టెంబర్ 1నుంచి 2017 ఆగస్టు 31 మధ్య జన్మించిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బోనఫైడ్ సర్టిఫికెట్, 3 వ తరగతి పోగ్రెస్ కార్డ్, 5 పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో ఉదయం 9.30 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) ఘట్‌కేసర్‌లో సంప్రదించాలని కోరారు. వివరాలకు శ్రీరాములు సెల్ నంబర్ 96405 01084 ను సంప్రదించాలన్నారు.

18న వేలం పాట

పోచారం,జూన్14: పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ శ్రీరంగనాథస్వామి ఆలయంలో పూజా సామగ్రి, కొబ్బరి కాయల విక్రయ వేలం పాటను ఈనెల 18వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ భాగ్యలక్ష్మి తెలిపారు. ఉదయం 11గంటలకు ఈ వేలంను ఆలయంలో నిర్వహిస్తామన్నారు. ఆగస్టు 1, 2025నుంచి,జూలై31,2026వరకు కొబ్బరి కాయలు,పూ జా సామగ్రిని విక్రయాలను నిర్వహించుకోవచ్చునని వివరించారు.ఈ వేలంలో పాల్గొనే వారు రూ.10,000 చెల్లించాలని ఈవో సూచించారు.

ముగ్ధ మనోహరంగా నృత్యార్చన

నృత్య ప్రదర్శనలతో అలరిస్తున్న కళాకారులు

మాదాపూర్, జూన్ 14: కళాకారుల నృత్య ప్రదర్శన చేసి భక్తులను విశేషంగా అలరించారు. మాదాపూర్‌లోని అన్నమాచార్య భవన వాహిని వ్యవస్థాపకురాలు, పద్మశ్రీ, డా. శోభరాజు ఆధ్వర్యంలో విద్యార్థులతో శ్రీవరసిద్ధి వెంకటేశ్వరస్వామి వారి నృత్యం నిర్వహించారు. తొలుత విష్ణు సహస్రనామ స్తోత్రము, లక్ష్మీఅష్టోత్తర శతనామ స్తోత్రం, అన్నమయ్య అష్టోత్తరం, గురు స్తుతి చేయగ శ్రీభాస్కర డ్యాన్స్ అకాడమీ సంస్థ గురువు డి.సాత్విక శిష్య బృందం హోష్నవి, శ్రీశ్వేత, హర్షిత, లక్ష్మి ప్రనతి, మనస్వి, వైష్ణవి, శ్రీహిత, బాల భవ్య శ్రీ, సహస్ర, ధరనిత, ప్రజ్ఞ, హాసిని, చైత్ర, చైత్రిక సంయుక్తంగా కుంభ హారతి, అలరింపు, గణపతి తాళం, ముద్దుగారె యశోద, శివ కైవరం, తెలుగు భాష విజయం, అల్ల అల్ల వాడు హరి ఏమో (నవ జనార్దన పారిజాతం), చిదంబర స్తోత్రం వంటి సంకీర్తనలకు నృత్య ప్రదర్శనలు చేసి కనువిందు చేశారు. తదనంతరం కళాకారులను సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డా. నందకుమార్ జ్ఞాపిక అందించి అభినందించారు. అనంతరం స్వరసిద్ధి వేంకటేశ్వరస్వామి వారికి మంగళ హారతులు అందించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఉత్తమ మార్గం

ఆర్.కె.పురం, జూన్ 13:రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లాలోని అన్ని కోర్టు ప్రాంగణాలలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కర్ణ కుమార్ మాట్లాడుతూ, జాతీయ లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్‌లో సెటిల్ చేసుకోవడం ద్వారా సివిల్ కేసులలో చెల్లించిన కోర్టు ఫీజు కూడా తిరిగి పొందొచ్చు అని చెప్పారు. ఆస్తి పరమైన కేసులు, కుటుంబ సమస్యల కేసులు పరిష్కారం చేసుకోవడానికి ఈ లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం ఒక మంచి వేదిక అని చెప్పారు. లోక్ అదాలత్‌లో కేసు రాజీ అవ్వడం ద్వారా ఇరు వర్గాలు గెలిచినట్టే అని అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పి. శ్రీవాణి మాట్లాడుతూ, రంగా రెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టు ప్రాంగణాలలో 22 లోక్ అదాలత్ బెంచిలు ఏర్పాటు చేశామని, ఇందులో రాజీకి ఆమోదయోగ్యమైన క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద బీమా కేసులు, కన్స్యూమర్ కోర్టు కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించుకోవచ్చునన్నారు.

IN THE COURT OF THE HON`BLE SENIOR CIVIL JUDGE :: R.R.DISTRICT AT : KUKATPALLY.
O.S. No. 85 of 2025
Between:
1. SMT. YEDIRE SANDHYA RANI & Others. ... Plaintiff
AND
1. The Tahsildar, Serilingampally Mandal & others, ... Defendants
To,
R3. Whomsoever it may concern
NOTICE
Please take notice that the plaintiffs herein have filed a suit for declaration to declare the plaintiffs and defendant No.2 as a legal heirs of Late Yedire Satish Kumar who was died on 11-07-2024 in respect of suit schedule property H.No.2-56/33/12/F (GHMCPTI/ Assessment No.1129917760), Adm: 120.0 sq.yards equivalent to 100.32 sq.meters situated at Khanamet (V), Serilingampally (M) and Greater Hyderabad Municipal Corporation Limits of Chandanagar circle-21 R.R. District-500050, T.S against defendants before the Hon'ble Senior Civil Judge R.R.Dist at Kukkatpally. The above suit is posted on 11.07.2025 for your appearance. On that day you may appear before Hon'ble Senior Civil Judge R.R.Dist at Kukkatpally by 10:30 A.M., either in person or through advocate failing which the case will be decided in your absence.
// By Order of the Court //
Sd/- **S.SUJATHA**
M.VINOD KUMAR
Advocates,
Sangareddy.